ఎంపీగా గెలిపిస్తే అందుబాటులో ఉంటా

● దానం నాగేందర్



ముత్యాలమ్మ అమ్మవారిని దర్శించుకుని పూజలు చేస్తున్న దానం నాగేందర్

అంబర్‌పేట, ఏప్రిల్ 28 (ఆంధ్రజ్యోతి): అంబర్‌పేట నియోజకవర్గంలో ఏ ప్రాంతానికి వెళ్లిన ప్రజలు తనను తమవాడిగా ఆదరిస్తున్నారని సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దానం నాగేందర్ అన్నారు. ఆదివారం ముత్యాలమ్మ దేవాలయంలో బోనాల వేడుకల్లో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. తనను ఎంపీగా గెలిపిస్తే అంబర్‌పేట నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. ప్రజల సమస్యలు పరిష్కరించడమే తన లక్ష్యమని, వారికి నిత్యం అందుబాటులో ఉంటానని అన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను ప్రజలు వినియోగించుకుంటున్నారని, ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటు వేస్తారనే నమ్మకం తనకు ఉందన్నారు. సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి తనను గెలిపించాలని ఆయన కోరారు.

దానం గెలుపునకు కార్యకర్తలు కృషి చేయాలి

ఎర్రగడ్డ, ఏప్రిల్ 28 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్‌ను భారీ మెజారిటీతో గెలిపించడానికి పార్టీ అనుబంధ కమిటీలు, నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని కాంగ్రెస్ నగర ప్రధాన కార్యదర్శి, ఎర్రగడ్డ అధ్యక్షులు దూడల రవి గౌడ్ అన్నారు. ఆదివారం ఎర్రగడ్డ డివిజన్ కళ్యాణ్ నగర్ వెంచర్ త్రీ కమ్యూనిటీ హాల్లో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల ప్రచారం ముమ్మరం చేయాలని సూచించారు. ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి మూడు నెలల్లో చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలన్నారు. ఎర్రగడ్డ డివిజన్ మాజీ అధ్యక్షుడు ఎర్ర కృష్ణకుమార్ మాట్లాడుతూ.. సికింద్రాబాద్ నియోజకవర్గం అభివృద్ధికి బీజేపీ అభ్యర్థి కిషన్‌రెడ్డి చేసిందేమీ లేదని ఆరోపించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సుదం, ఏలేశ్వరావు, నాగేందర్, డాక్టర్ లహర్ గాంధీ, రమేష్ నాయక్, దేవా, యాకమ్మ తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీ ఎర్రగడ్డ డివిజన్ సమావేశంలో మాట్లాడుతున్న నగర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దూడల రవి గౌడ్

క్రికెట్ బెట్టింగ్ చేస్తున్న సాఫ్ట్‌వేర్ ఉద్యోగి అరెస్టు

బంజారాహిల్స్, ఏప్రిల్ 28(ఆంధ్రజ్యోతి): క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని పోలీసులు అరెస్టు చేశారు. ఫిలింనగర్ డీజే బార్‌లో క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్నారని పోలీసులకు సమాచారం అందింది. ఈ మేరకు 27న బార్‌లో తనిఖీలు నిర్వహించగా జూబ్లీహిల్స్ మస్తాన్‌నగర్‌కు చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి చెరుకూరి రమేష్ లోటస్ 247యాప్ ద్వారా ఐపీఎస్ బెట్టింగ్ నిర్వహిస్తున్నట్టు తెలిసింది. రమేష్‌ను అరెస్టు చేసి సెల్‌ఫోన్‌తో పాటు 16 వేల రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నారు. రమేష్ పేరిట లోటస్ యాప్‌లో రూ. 1.02 లక్షలు ఉన్నట్టు పోలీసుల విచారణలో తేలింది. ఫిలింనగర్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

డెలివరీ బాయ్‌పై దాడి

బంజారాహిల్స్, ఏప్రిల్ 28(ఆంధ్రజ్యోతి): జొమాటో డెలివరీ బాయ్‌పై ఇద్దరు యువకులు అకారణంగా దాడి చేసి తీవ్రంగా గాయపర్చారు. బంజారాహిల్స్ రోడ్డు నంబరు-10కి చెందిన అష్ఫాక్ ఖాన్ జొమాటో డెలివరీ బాయ్. ఈ నెల 27న టోలీచౌకిలో డెలివరీ ఇచ్చి ఇంటికి వెళ్తుండగా, ఫిలింనగర్ మూన్‌షైన్ పబ్ వద్దకు రాగానే అక్కడున్న రాకేష్ అనే యువకుడు రోడ్డుపై వెళ్తున్న వారిని ఆపుతూ గొడవ పడుతున్నాడు. ఈ క్రమంలో అష్ఫాక్‌ఖాన్‌ను ఆపి దుర్భషలాడాడు. ఇంతలో అక్కడే ఉన్న రాకేష్ స్నేహితుడు సంతోష్ వచ్చి మంచినీటి బాటిల్‌తో అష్ఫాక్‌ఖాన్‌పై దాడి చేసి తీవ్రంగా గాయపర్చారు. బాధితుడు అష్ఫాక్‌ఖాన్ ఫిర్యాదు మేరకు జూబ్లీహిల్స్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

భర్త ఇంటికి రావడంలేదని భార్య ఆత్మహత్య

పేట్‌బషీరాబాద్, ఏప్రిల్ 28(ఆంధ్రజ్యోతి): భర్త ఇంటికి రావడం లేదని మనస్తాపం చెందిన భార్య ఉరేసుకొని ఆత్మహత్యకు యత్నించి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందింది. పేట్‌బషీరాబాద్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకా రం.. కర్ణాటకకు చెందిన శ్రీనివాస్, రేణుక(24) భార్యాభర్తలు. వీరు బతుకుదెరువు కోసం నగరానికి వలసొచ్చి కుత్బుల్లాపూర్ ఎంఎన్‌రెడ్డినగర్‌లో నివాసం ఉంటూ చిత్తు కాగితాలు ఏరుకొని జీవనం సాగిస్తున్నారు. ఇటీవల భార్యాభర్తలు గొడవపడడంతో భర్త ఇంట్లో నుంచి వెళ్లిపోయాడు. భర్త తిరిగి ఇంటికి రావడంలేదనే మనస్తాపంతో ఈ నెల 25న రేణుక ఇంట్లోని సీలింగ్ ఫ్యాన్‌కు చీరతో ఉరేసుకొంది. గమనించిన స్థానికులు తలుపులు పగలగొట్టి కిందికి దించి సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. అక్కడ వైద్యుల సూచన మేరకు గాంధీ ఆస్పత్రికి తరలించారు. అప్పటి నుంచి చికిత్స పొందుతూ ఆదివారం మృతిచెందింది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

భార్య పుట్టింటి నుంచి రావడం లేదని భర్త..

భార్య పుట్టింటి నుంచి రావడం లేదని మనస్తాపం చెందిన భర్త పురుగుల మందు తాగి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. పేట్‌బషీరాబాద్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. దూలపల్లికి చెందిన కుమ్మరి రాములు(46) భార్యతో గొడవ పడడంతో వారం రోజుల క్రితం ఆమె తాండూరులోని పుట్టింటికి వెళ్లి అక్కడే ఉంటుంది. భార్య తిరిగి తన ఇంటికి రావడంలేదని మనస్తాపం చెందిన రాములు ఈ నెల 27న రాత్రి ఇంట్లో పురుగుల మందు తాగి, భార్యకు పురుగుల మందు డబ్బాని ఫొటో తీసి వాట్సాప్‌లో పంపించాడు. భార్య పుట్టింటి నుంచి వచ్చి రాములును గాంధీ ఆస్పత్రికి తీసుకెళ్లింది. అప్పటి నుంచి చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

మరో ఘటనలో మహిళ ఆత్మహత్యాయత్నం

రాంగోపాల్ పేట్, ఏప్రిల్ 28 (ఆంధ్రజ్యోతి): కుటుంబ కలహాలతో ఓ మహిళ ఆదివారం హుస్సేన్‌సాగర్‌లో దూకి ఆత్మహత్యకు యత్నించింది. సెక్రటేరియట్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అత్తాపూర్‌కు చెందిన మహిళ (33)కు వివాహమై 8ఏళ్లు అయినా పిల్లలు కలగలేదు. దీంతో అత్తింటి వారి పోరు ఎక్కువవ్వడంతో మానసికంగా కృంగిపోయిన మహిళ ఆదివారం మధ్యాహ్నం సెక్రటేరియట్ నార్త్ ఈస్ట్‌గేట్ ఎదురుగా ఉన్న హుస్సేన్ సాగర్ జలాశయంలో దూకింది. అదే సమయంలో సెక్రటేరియట్ గేటు వద్ద విధులు నిర్వహిస్తున్న మహిళా కానిస్టేబుల్ టీఎస్ఎస్పీ కానిస్టేబుల్ అశోక్‌ను అప్రమత్తం చేయగా, ఆయన వెంటనే ఆ మహిళను కాపాడి సెక్రటేరియట్ పోలీసులకు అప్పగించాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు కుటుంబ సభ్యులను రప్పించి ఆ మహిళకు, కుటుంబ సభ్యులకు కౌన్సెలింగ్ ఇచ్చి వారికి అప్పగించారు.

తప్పిపోయిన బాలుడు.. తల్లిదండ్రులకు అప్పగింత

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, ఏప్రిల్ 28 (ఆంధ్రజ్యోతి): ఇంటి నుంచి పారిపోయి రైల్వే స్టేషన్‌కు వచ్చిన ఏడేళ్ల బాలుడిని తల్లిదండ్రులకు అప్పగించారు. మౌలాలి ఆర్పీఎఫ్ కే.కిష్టయ్య తెలిపిన వివరాల ప్రకారం.. బేగంపేట్ ప్రకాశ్‌నగర్‌కు చెందిన ఏడేళ్ల బాలుడు ఇంటి నుంచి పారిపోయి సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు చేరుకున్నాడు. ఆ సమయంలోనే మౌలాలి ఆర్పీఎఫ్ సీఐ కిష్టయ్య, మహిళా కానిస్టేబుల్ రంజన్ నామ్‌దేవ్‌లు ఇద్దరికీ ఒంటరిగా నిలబడి ఉన్న బాలుడు కంటపడ్డాడు. వెంటనే బాలుడిని నుంచి పూర్తి వివరాలు సేకరించిన ఆర్పీఎఫ్ పోలీసులు చైల్డ్ హెల్ప్‌లైన్ ప్రతినిధి జనార్ధన్ పర్యవేక్షణలో తండ్రి జ్ఞానేశ్వర్, తల్లి రాధికకు అప్పగించారు.



రైల్వే స్టేషన్‌లో దొరికిన బాలుడిని తలిదండ్రులకు అప్పగిస్తున్న మౌలాలి ఆర్పీఎఫ్ సీఐ కిష్టయ్య

ప్రభుత్వ స్థలంలో ఆక్రమణ తొలగింపు..

● రెవెన్యూ సిబ్బందిని అడ్డుకున్న నిర్మాణదారుడు

బంజారాహిల్స్, ఏప్రిల్ 28(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ స్థల ఆక్రమణను అడ్డుకొని నిర్మాణాలు తొలగిస్తున్న రెవెన్యూ సిబ్బందిని అడ్డుకున్న నిర్మాణదారుడిపై పోలీసులు కేసు నమోదు చేశారు. షేక్‌పేట మండల పరిధిలో వార్డు నెంబరు-12 సర్వే నంబరు-102/1, బంజారాహిల్స్ రోడ్డు నంబరు-12లో 3,800గజాల ప్రభుత్వ స్థలం ఉంది. ఈ స్థలం తమదేనంటూ కొంత మంది వాదిస్తుండడంతో వ్యవహారం కోర్టు పరిధిలో ఉంది. ఇదిలా ఉండగా సునీల్‌రెడ్డి అనే నిర్మాణ దారుడు ఈ స్థలం తనదేనని నిర్మాణాలు చేపట్టేందుకు జీహెచ్ఎంసీకి దరఖాస్తు పెట్టుకున్నాడు. ఇది ప్రభుత్వ స్థలం కావడంతో అధికారులు అనుమతి నిరాకరించారు. ఇటీవలె సునీల్ స్థలం చుట్టూ ప్రహరీ నిర్మాణం చేపట్టాడు. సమాచారం అందుకున్న రెవెన్యూ అధికారులు ఈ నెల 20న నిర్మాణాలను కూల్చివేసి ప్రభుత్వ సూచిక బోర్డు ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో విధుల్లో ఉన్న రెవెన్యూ సిబ్బందిని నిర్మాణ దారుడు సునీల్‌రెడ్డి అతని మనుషులు అడ్డుకున్నారు. విధులకు ఆటంకం కలిగించేలా ప్రవర్తించారు. షేక్‌పేట తహసీల్దార్ అనితారెడ్డి ఫిర్యాదు మేరకు బంజారాహిల్స్ పోలీసులు సునీల్‌రెడ్డి, అతడి మనుషులపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ఆలయ అభివృద్ధికి కృషి చేయాలి



సమావేశంలో కమిటీ అధ్యక్షుడు చెన్నారెడ్డి, తదితరులు

ఎర్రగడ్డ, ఏప్రిల్ 28 (ఆంధ్రజ్యోతి): హేమావతినగర్‌లోని ప్రసన్నాంజనేయ స్వామి ఆలయాభివృద్ధికి కృషి చేయాలని ఆలయ కమిటీ అధ్యక్షుడు, ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు గూడూరి చెన్నారెడ్డి అన్నారు. ఆదివారం ఆలయంలో జరిగిన కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఆలయం వాస్తుకు అనుకూలంగా పునర్నిర్మాణం చేపట్టాలన్నారు. ఇక్కడ నిర్మితమైన దేవాలయాలు వాస్తుకు విరుద్ధంగా ఉన్నాయని, వాటిని సరి చేయాల్సిన బాధ్యత ఆలయ కమిటీపైన, అర్చకులపైన ఉందన్నారు. అందరి సహకారంతో ఆలయాన్ని అభివృద్ధి చేయాలన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేహెచ్ఎస్. శర్మ, సభ్యులు చింతపల్లి శోభారెడ్డి, బి.నర్సింగ్ రావు, పి.నరేందర్ గౌడ్, సురేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మెగా రక్తదాన శిబిరం



శిబిరంలో రక్తదానం చేస్తున్న ప్రతినిధులను అభినందిస్తున్న జోగిందర్ సుఖిజ

ఖైరతాబాద్, ఏప్రిల్ 28(ఆంధ్రజ్యోతి): మానవ్ ఏక్తా దివస్ సందర్భంగా సంత్ నిరంకారి మిషన్ సామాజిక శాఖ, సంత్ నిరంకారి ఛారిటబుల్ ట్రస్టుల సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా ఏక కాలంలో వేలాది మంది రక్తదానం చేశారు. లక్డీకాపూల్‌లోని సంత్ నిరంకారి సత్సంగ్ భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో నిరంకారి మండల కార్యదర్శి, ఇన్‌చార్జి మెంబర్ సామాజిక సంక్షేమ విభాగం ఇన్‌చార్జి మెంబర్ జోగిందర్ సుఖిజ హాజరై 200మంది రక్తదాతలను అభినందించారు. రెడ్‌క్రాస్ సొసైటీతో పాటు పలు ఆస్పత్రుల వైద్యులు వచ్చి రక్తాన్ని సేకరించారు.

కొత్త సాంస్కృతిక సంస్థలు ఆవిర్భవించాలి



జయకృష్ణ ఆర్ట్స్, కల్చరల్ అసోసియేషన్ లోగోను ఆవిష్కరిస్తున్న త్రినాథరావు, శ్రీనివాస్‌నాయుడు తదితరులు

చిక్కడపల్లి, ఏప్రిల్ 28 (ఆంధ్రజ్యోతి): కొత్త సాంస్కృతిక సంస్థలు ఆవిర్భవించాలని ఎస్‌బీఐ రిటైర్డ్ ఏజీఎం సీహెచ్ త్రినాథ రావు అన్నారు. త్యాగరాయగానసభలో ఆదివారం ప్రముఖ గాయకుడు శ్రీనివాస్‌నాయుడు పర్యవేక్షణలో జయకృష్ణ ఆర్ట్స్, కల్చరల్ అసోసియేషన్ ఆవిర్భావ సభ జరిగింది. సంస్థ లోగోను ఆవిష్కరించిన త్రినాథరావు మాట్లాడుతూ.. కొత్త సంస్థలు ఆవిర్భవించడం వల్ల నూతన గాయనీగాయకులకు అవకాశాలు వస్తాయన్నారు. శ్రీనివాస్‌నాయుడు మాట్లాడుతూ.. తన తల్లిదండ్రులు జయలక్ష్మి, కృష్ణరావును స్మరించుకుంటూ సోదరుల ప్రోత్సాహంతో సంస్థను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా గాయకులు గీతాలు ఆలపించారు.

'పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం'

రాజేంద్రనగర్, ఏప్రిల్ 28 (ఆంధ్రజ్యోతి): వేసవిలో ఎండలకు పక్షులు విలవిలలాడిపోతున్నాయని, వాటి సంరక్షణకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని హైకోర్టు న్యాయమూర్తి ఎం. లక్ష్మణ్ పిలుపునిచ్చారు. రాజేంద్రనగర్ సర్కిల్ అత్తాపూర్ చింతకుంట పార్కులో వాకర్స్ అసోసియేషన్ సభ్యులతో కలిసి ఆదివారం ఆయన పక్షులకు నీటి వసతి కల్పించారు. ఎండలకు పక్షులు పండుటాకుల్లా రాలిపోతున్నాయని, చుక్క నీరు దొరకక అల్లాడుతున్నాయన్నారు. చింతకుంట పార్కులో మార్నింగ్ వాకర్స్ సైతం పక్షులను కాపాడడానికి, వాటికి తాగడానికి నీరు అందించడానికి సౌకర్యాలు కల్పించడం సంతోషకరమైన విషయమన్నారు. సామాజిక కార్యకర్త మ్యాడం మధుసూదన్ మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణతో పాటు ప్రకృతికి పట్టుకొమ్మలైన పక్షులను రక్షించడానికి ప్రజలు ముందుకు రావడం హర్షించదగ్గ విషయమన్నారు. కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు వినోద్‌కుమార్, సుబ్బరాజు, జగన్మోహన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



రాజేశ్వరరావు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సతీష్‌కుమార్, తదితరులు

శ్రీపతి రాజేశ్వరరావుకు నివాళి

సనత్‌నగర్, ఏప్రిల్ 28(ఆంధ్రజ్యోతి): మాజీ మంత్రి శ్రీపతి రాజేశ్వరరావు వర్ధంతి సందర్భంగా ఆదివారం సనత్‌నగర్ మోడల్ కాలనీలో ఆయన చిత్రపటానికి టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీపతి సతీష్‌కుమార్, తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కాట్రగడ్డ ప్రసూన, నాయకులు బోనాల శ్రీనివాస్‌గౌడ్, రాజు, మల్లేష్, యాదగిరి, రవి, మురళి, శ్యామ్, ప్రసాద్, గిరిని శ్రీను, తిరుపతి నాయుడు, మురహరిగౌడ్, ప్రవీణ్, వీరన్న బాబు, దేవి తదితరులు పాల్గొన్నారు.

రెండు దశాబ్దాలుగా పత్రిక రచన సేవకు గాను ఆదివారం ద ప్లాజా హోటల్‌లో స్పందన ఇంటర్నేషనల్ ఫౌండేషన్ పురస్కారం-2024 అందుకుంటున్న ప్రముఖ రచయిత్ర డా.డి.వనిత

- హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 28(ఆంధ్రజ్యోతి)





ఆత్మీయ సమ్మేళనంలో పూర్వవిద్యార్థులు, ఉపాధ్యాయులు

పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

పేట్‌బషీరాబాద్, ఏప్రిల్ 28(ఆంధ్రజ్యోతి): కొంపల్లి పురపాలక సంఘం పరిధిలోని దూలపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ 2003-04 పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఆనాటి విద్యార్థులు పాతనాటి జ్ఞాపకాలను గుర్తు చేస్తుకున్నారు. 20 సంవత్సరాల క్రితం విద్యార్థులుగా ఏ తరగతి గదిలో కూర్చొన్నారో, ఆ గదిలోనే కార్యక్రమం నిర్వహించు కోవడం ఆనందంగా ఉందని పూర్వవిద్యార్థులు తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు.

నేడు జేపీ నడ్డా రోడ్ షో

నిజాంపేట్, ఏప్రిల్ 28 (ఆంధ్రజ్యోతి): నిజాంపేట్ కార్పొరేషన్‌లో భవ్యాస్ అపార్ట్‌మెంట్ నుంచి హనుమాన్ టెంపుల్ వరకు సోమవారం నిర్వహించనున్న బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా రోడ్ షో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీజేపీ నిజాంపేట కార్పొరేషన్ అధ్యక్షుడు ఆకుల సతీష్ నాయకులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంపై సమీక్ష చేయడానికి మాజీ ఎమ్మెల్సీ రామచంద్రారావు, బీజేపీ నాయకులు పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో పలు సూచనలు, సలహాలు చేశారు.

'ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత'

నల్లకుంట, ఏప్రిల్ 28 (ఆంధ్రజ్యోతి): ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అన్నారు. ఆదివారం నల్లకుంట డివిజన్ న్యూఇందిరానగర్‌లో పోచమ్మ ఆలయ నూతన ముఖద్వారం (కమాన్)ను ప్రారంభించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు జి. శంకర్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

మే 1 నుంచి రాజ్యాంగంపై అవగాహన శిబిరాలు

బర్కత్‌పుర, ఏప్రిల్ 28 (ఆంధ్రజ్యోతి): భారత రాజ్యాంగంపై అన్ని వర్గాల ప్రజలకు అవగాహన కల్పించడానికి మే 1 నుంచి 24వ తేదీ వరకు శిబిరాలను నిర్వహిస్తున్నామని దక్షిణ భారత అడ్వకేట్స్ జేఏసీ అధ్యక్షుడు సుధా నాగేందర్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా అవగాహన శిబిరాలు నిర్వహిస్తామన్నారు. ఆదివారం జేఏసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. యువత, విద్యార్థులకు రాజ్యాంగంపై సరైన అవగాహన లేకపోవడం వల్ల అనేక అనర్థాలు వస్తున్నాయన్నారు. రాజ్యాంగంపై అవగాహన కల్పించడంతో పాటు ఉచితంగా రాజ్యాంగ ప్రతులను అందజేస్తున్నామన్నారు. జేఏసీ కార్యాలయంలో ప్రతిరోజూ సాయంత్రం 4నుంచి 6గంటల వరకు అవగాహన శిబిరాలు కొనసాగుతాయన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా, మండల కేంద్రాల్లో అవగాహన శిబిరాలు ఉంటాయని పేర్కొన్నారు. వివరాలకు 8885670270 ఫోన్ నంబర్‌లో సంప్రదించాలని ఆయన కోరారు.

'డాక్టర్ రేష్మ ఉన్నత శిఖరాలకు ఎదగాలి'

గోల్నాక, ఏప్రిల్ 28 (ఆంధ్రజ్యోతి): నేషనల్ బోర్డు ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఇన్ మెడికల్ సైన్సెస్‌లో బంగారు పతకాన్ని సాధించిన ఈఎన్‌టీ డాక్టర్ రేష్మను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆదివారం సత్కరించారు. ఆయన మాట్లాడుతూ.. జాతీయస్థాయిలో పిన్న వయస్సులో బంగారు పతకం రావడం గర్వించదగ్గ విషయమన్నారు. రేష్మ మరిన్ని ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఆమె రేష్మ తల్లిదండ్రులు వినోద్‌కుమార్, శారద, జైస్వాల్‌గార్డెన్ కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు చింతల శ్రీనివాస్‌ముదిరాజ్, చైర్మన్ ఎ.రామాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ లీగ్ విజేత మౌలాలీ డీజిల్ షెడ్

చిలకలగూడ, ఏప్రిల్ 28 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్, ఆర్ఆర్‌సీ మైదానంలో ఆదివారం మౌలాలి ప్రీమియర్ క్రికెట్ లీగ్ 20204 పోటీలు ఉత్కంఠభరితంగా సాగాయి. దక్షిణ మధ్య రైల్వే, కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ అధ్యక్షుడు చిలుకుస్వామి పోటీలు లాంఛనంగా ప్రారంభించి మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఉల్లాసం, ఆరోగ్యం లభిస్తాయని, ప్రతి ఒక్కరూ క్రీడల్లో చురుగ్గా పాల్గొనాలని తెలిపారు. ఆర్గనైజర్ మహేష్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో ఆరు జట్లు పాల్గొనగా, హోరాహోరీ జరిగిన మ్యాచ్‌లలో మౌలాలీ డీజిల్ షెడ్ విజేతగా, రన్నర్ అప్‌గా ట్రైన్ సెట్ మెయింటెనెన్స్ నిలిచింది. విజేతలకి బహుమతులు అందజేశారు.

ముదిరాజ్‌లను బీసీ-ఏ జాబితాలో చేర్చొద్దు

● సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి

● లేదంటే కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా ఓటు..



అభివాదం చేస్తున్న తెలంగాణ ప్రదేశ్ గంగపుత్ర సంఘం, బీసీ-ఏ కుల సంఘాల నాయకులు

పంజాగుట్ట, ఏప్రిల్ 28(ఆంధ్రజ్యోతి): తెలంగాణలో ముదిరాజ్ సామాజిక వర్గాన్ని బీసీ-ఏ జాబితాలో చేర్చవద్దని తెలంగాణ ప్రదేశ్ గంగపుత్ర సంఘం, బీసీ-ఏ కుల సంఘాలు డిమాండ్ చేశాయి. ఆదివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గడప శ్రీహరి, నగర అధ్యక్షుడు చాట్ల సదానంద్, నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు ప్రొఫెసర్ బాగయ్య, బీసీ-ఏ కులాల ఐక్య వేదిక అధ్యక్షుడు ఎం.ఎస్ నరహరి, తదితరులు మాట్లాడారు. ఈ నెల 14న నారాయణపేట్‌లో జరిగిన ఎన్నికల బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి బీసీ-డి గ్రూపులో ఉన్న ముదిరాజ్‌లను అత్యంత వెనుకబడిన బీసీ-ఏ జాబితాలో కలుపుతామని అనడాన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని, లేకపోతే కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా ఓటు వేస్తామని వారు హెచ్చరించారు. ప్రస్తుతం సుప్రీం కోర్టులో కేసు పెండింగులో ఉందని, ఎన్నికల కోడ్ ఉండగా సీఎం మాట్లాడడం.. కోర్టు ధిక్కారం కాదా.. అని వారు ప్రశ్నించారు. అనంతరామన్ కమిషన్ నివేదికను తుంగలో తొక్కి, ఓటు బ్యాంకు రాజకీయాల కోసం కులాల మధ్య చిచ్చుపెట్టుతున్నారని ఆరోపించారు. ఉమ్మడి రాష్ట్రంలో, ప్రస్తుతం ముదిరాజ్ సామాజిక వర్గం వారు ఎన్నో పదవులు అనుభవించారని, అలాంటి వారిని యాచక కులాలు, దేశదిమ్మరులు, చట్టసభలు ఎలా ఉంటాయో కూడా తెలియని బీసీ-ఏ కలపాలను కోవడం శోచనీయమన్నారు. జనాభాలో 10శాతం ఉన్న వారిని ఏ శాస్త్రీయ పద్ధతి లేకుండా 18 శాతం ఉన్న 57 కులాలలో కల్పడాన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. వారిని బీసీ-ఏలో కలిపే ముందు అత్యంత వెనుకబడిన కులాలను ఎస్సీ, ఎస్టీ జాబితాలో కలిపిన తరువాత, ముదిరాజ్‌లను ఏ జాబితాలో అయినా కలుపుకోగలరని అన్నారు. గంగపుత్రులకు, బీసీ-ఏ కులాలకు తీవ్ర అన్యాయం జరుగుతున్నా.. ఎవరూ పట్టించుకోవడం లేదని వారు వాపోయారు. ఇప్పటికైనా సీఎం రేవంత్ రెడ్డి స్పందించి వెంటనే తన వ్యాఖ్యలు ఉపసంహరించుకుని ఒక ప్రకటన చేయాలన్నారు. త్వరలో సీఎంను కలిసి వాస్తవాలను వివరిస్తామని వారు తెలిపారు. ఈ సమావేశంలో బీసీ-ఏ కుల సంఘాల నాయకులు డాక్టర్ బి.లక్ష్మయ్య, బాలరాజు, ముత్యాల నర్సింహులు, జి.శివరత్నం, పిల్లి శంకర్, ఓం ప్రకాష్, ఉసా నర్సింహ బెస్త, మల్లేష్, స్వర్ణలత, సుధాకర్ పాల్గొన్నారు.

'డ్రైనేజీ సమస్య పరిష్కరించండి'



మహా భారత్‌నగర్‌లో డ్రైనేజీ నిండి ప్రవహిస్తున్న మురుగు

ఖైరతాబాద్, ఏప్రిల్ 28 (ఆంధ్రజ్యోతి): ఖైరతాబాద్‌లోని పలు ప్రాంతాల్లో డ్రైనేజీలు పొంగిపొర్లుతున్నాయి. దీంతో రోడ్లపై, వీధుల్లో భరించలేని దుర్వాసన వస్తోంది. అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. మహాభారత్‌నగర్ పెద్దమ్మ దేవాలయం వెనక 20 రోజులుగా డ్రైనేజీలు పొంగుతూ వీధుల్లో మురుగు ప్రవహిస్తోంది. దుర్వాసనను భరించలేకపోతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాత దూద్‌ఖానా ఎదురుగా ఎమ్మెల్యే దానం నాగేందర్ ఇంటి సమీపంలో సైతం వారం రోజులుగా రోడ్డుపై డ్రైనేజీలు పొంగుతూ రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయి. వీటి విషయమై జలమండలి అధికారులకు ఆన్‌లైన్‌లో, స్వయంగా ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా జలమండలి అధికారులు డ్రైనేజీ పొంగులకు పరిష్కారం చూపాలని స్థానికులు కోరుతున్నారు.

ఎంపీగా గెలిపిస్తే అందుబాటులో ఉంటా

● దానం నాగేందర్



ముత్యాలమ్మ అమ్మవారిని దర్శించుకుని పూజలు చేస్తున్న దానం నాగేందర్

అంబర్‌పేట, ఏప్రిల్ 28 (ఆంధ్రజ్యోతి): అంబర్‌పేట నియోజకవర్గంలో ఏ ప్రాంతానికి వెళ్లిన ప్రజలు తనను తమవాడిగా ఆదరిస్తున్నారని సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దానం నాగేందర్ అన్నారు. ఆదివారం ముత్యాలమ్మ దేవాలయంలో బోనాల వేడుకల్లో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. తనను ఎంపీగా గెలిపిస్తే అంబర్‌పేట నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. ప్రజల సమస్యలు పరిష్కరించడమే తన లక్ష్యమని, వారికి నిత్యం అందుబాటులో ఉంటానని అన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను ప్రజలు వినియోగించుకుంటున్నారని, ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటు వేస్తారనే నమ్మకం తనకు ఉందన్నారు. సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి తనను గెలిపించాలని ఆయన కోరారు.

దానం గెలుపునకు కార్యకర్తలు కృషి చేయాలి

ఎర్రగడ్డ, ఏప్రిల్ 28 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్‌ను భారీ మెజారిటీతో గెలిపించడానికి పార్టీ అనుబంధ కమిటీలు, నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని కాంగ్రెస్ నగర ప్రధాన కార్యదర్శి, ఎర్రగడ్డ అధ్యక్షులు దూడల రవి గౌడ్ అన్నారు. ఆదివారం ఎర్రగడ్డ డివిజన్ కళ్యాణ్ నగర్ వెంచర్ త్రీ కమ్యూనిటీ హాల్లో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల ప్రచారం ముమ్మరం చేయాలని సూచించారు. ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి మూడు నెలల్లో చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలన్నారు. ఎర్రగడ్డ డివిజన్ మాజీ అధ్యక్షుడు ఎర్ర కృష్ణకుమార్ మాట్లాడుతూ.. సికింద్రాబాద్ నియోజకవర్గం అభివృద్ధికి బీజేపీ అభ్యర్థి కిషన్‌రెడ్డి చేసిందేమీ లేదని ఆరోపించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సుదం, ఏలేశ్వరావు, నాగేందర్, డాక్టర్ లహర్ గాంధీ, రమేష్ నాయక్, దేవా, యాకమ్మ తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీ ఎర్రగడ్డ డివిజన్ సమావేశంలో మాట్లాడుతున్న నగర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దూడల రవి గౌడ్

పార్లమెంట్ సభ్యుడిగా అవకాశం కల్పించాలి

● బీఆర్ఎస్ అభ్యర్థి తీగుళ్ల పద్మారావుగౌడ్

బౌద్ధనగర్, ఏప్రిల్ 28 (ఆంధ్రజ్యోతి): పార్లమెంట్ సభ్యునిగా తనకు అవకాశం కల్పించాలని, ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటువేసి గెలిపించాలని సికింద్రాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి తీగుళ్ల పద్మారావుగౌడ్ అన్నార్ల రాజుసాగర్, యువనేత రామేశ్వర్‌గౌడ్, పాల్గొన్నారు.

బౌద్ధనగర్: సికింద్రాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి టి.పద్మారావుగౌడ్‌ను గెలపించాలని కోరుతూ ఆదివారం వారాసిగూడ పలు ప్రాంతాల్లో బీఆర్ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారంను నిర్వహించారు. బౌద్ధనగర్ డివిజన్ కార్పొరేటర్ కంది శైలజ ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను పంపిణీ చేసి కారు గుర్తుకు ఓటు వేసి పద్మారావు గౌడ్‌ను గెలిపించాలని కోరారు. మాజీ కార్పొరేటర్ కంది నారాయణ, నాయకులు బి.రాజేష్, మానస, బల్లాగీత, రేణుకాగౌడ్, కృష్ణకుమారి, సులోచన, పాల్గొన్నారు.



పద్మారావుగౌడ్‌కు హారతి ఇస్తున్న మహిళ



సమావేశంలో బీఆర్ఎస్ ఖైరతాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి మన్నె గోవర్ధన్‌రెడ్డి తదితరులు



వారాసిగూడలో ఓటర్లకు కరపత్రాలందజేస్తున్న కార్పొరేటర్ కందిశైలజ, మాజీ కార్పొరేటర్ నారాయణ తదితరులు

పద్మారావుగౌడ్‌కి మద్దతుగా ప్రచారం

చిలకలగూడ : సికింద్రాబాద్, పార్లమెంట్ అభ్యర్థి పద్మారావు గౌడ్‌ని భారీ మెజారిటీతో గెలిపించాలని మెట్టుగూడ కార్పొరేటర్ రాసూరి సునీత ఆదివారం విస్తృత ప్రచారం చేశారు. డివిజన్ పరిధిలోని లంబాడ బస్తీలో ఇంటింటికీ తిరిగి గత పదేళ్లలో నగరంలో సాధించిన ప్రగతిని వివరించి, కరపత్రాలు అందజేసి కారు గుర్తుకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ఎ.ఆర్.కృష్ణ, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

హామీల అమలులో కాంగ్రెస్ విఫలం

● ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

రాంగోపాల్‌పేట్, ఏప్రిల్ 28 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమలులో ఘోరంగా విఫలమైందని, ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించాలని సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ పిలుపునిచ్చారు. ఆదివారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని తన నివాసం వద్ద సనత్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులతో డివిజన్లవారిగా సమీక్షా సమావేశం నిర్వహించారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా సనత్‌నగర్ నియోజకవర్గ ఇన్‌చార్జిగా నియమితులైన సీనియర్ నాయకులు వెంకట్‌రెడ్డిని పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పరిచయం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సికింద్రాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావుగౌడ్‌కు రోజురోజుకూ ప్రజాదరణ పెరుగుతుందని తెలిపారు. ఎక్కడకు వెళ్ళినా ప్రచారంలో ప్రజలు నీరాజనాలు పలుకుతున్నారని పేర్కొన్నారు. పద్మారావుగౌడ్‌ను భారీ మెజార్టీతో గెలిపించేందుకు నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని చెప్పారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు కొలన్ బాల్‌రెడ్డి, అత్తిలి శ్రీనివాస్ గౌడ్, ఆకుల హరికృష్ణ, హన్మంతరావు, వెంకటేషన్ రాజు, శ్రీనివాస్‌గౌడ్, నాయకులు శ్రీహరి, అశోక్ యాదవ్, కర్నాకర్‌రెడ్డి, ఏసూరి మహేష్, సురేష్‌గౌడ్ పాల్గొన్నారు.



సనత్‌నగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

బీజేపీతోనే దేశం అభివృద్ధి, సుస్థిరత సాధ్యం



సమావేశంలో మాట్లాడుతున్న ఈటల రాజేందర్

నాచారం, ఏప్రిల్ 28(ఆంధ్రజ్యోతి): బీజేపీతోనే దేశం అభివృద్ధితోపాటు సుస్థిరత సాధ్యమని మల్కాజిగిరి లోక్‌సభ అభ్యర్థి ఈటల రాజేందర్ పేర్కొన్నారు. ఆదివారం నాచారం డివిజన్‌లో ఆయన ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు పార్టీలో చేరగా కండువా కప్పి బీజేపీలోకి ఈటల ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దేశానికి ప్రపంచంలోనే ప్రత్యేక గుర్తింపును తెచ్చిన మోడీకి మరోసారి మద్దతుగా నిలువాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు ప్రభాకర్, సుభాష్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు అమలు చేయాలి

తిరుమలగిరి ఏప్రిల్ 28 (ఆంధ్రజ్యోతి): అబద్ధాలు, మోసాలతో ప్రజలకు అమలు కాని వాగ్దానాలు చేసి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారని మల్కాజిగిరి లోక్‌సభ బీజేపీ అభ్యర్థి మాజీ మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కంటోన్మెంట్ నియోజకవర్గం వార్-7 అరుణ్ ఎన్‌క్లేవ్‌లో కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యుడు జె.రామకృష్ణ నేతృత్వంలో జరిగిన కాలనీవాసుల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై విమర్శలు గుప్పించారు. ప్రజలకు చేయవలసిన పనులను విస్మరించి బీజేపీపై దుష్ప్రచారం చేయడం మానుకోవాలని ఆయన సూచించారు. మోదీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వస్తే రాజ్యాంగం సవరణలు చేస్తారని, దాని వల్ల ప్రజలకు జరగవలసిన న్యాయం జరుగబోతోందని విమర్శించడం తగదన్నారు. ముఖ్యమంత్రి ఏ హోదాలో రాజ్యాంగం మారుస్తారని ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. ఓటర్లు ముందుకు వచ్చి ఆదరించడం వల్లే మాజీ మంత్రి మల్లారెడ్డి లాంటి నాయకులు తన విజయాన్ని గుర్తించి అభినందనలు తెలిపారని, వారు కాకుండా సీనియర్ రాజకీయ విశ్లేషకులు సైతం తన విజయం ఖచ్చితంగా నిర్ధారిస్తున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ అభ్యర్థి వంశాతులకు మాట్లాడుతూ ఈటెల రాజేందర్ సహకారంతో నియోజకవర్గంలో సమస్యలను పరిష్కరిస్తానని, తనకు ఒకసారి అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వార్డ్-7 బీజేపీ అధ్యక్షుడు ప్రభు ప్రశాంత్, పవన్, సుధీర్, విశ్వనాథ్, శ్రీధర్ రెడ్డి, శ్రీకాంత్, విజయ్, సునీల్, శేఖర్, మార్షల్, ప్రభు, ఉదయ్ కుమార్, హరికృష్ణ, మోహన్, శ్రీధర్, తరుణ్‌లు పాల్గొన్నారు.



వినాయకనగర్ డివిజన్‌లోని సాయికుటీర్, ఈస్ట్ కాకతీయనగర్‌లలో బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్‌కు మద్దతుగా ప్రచారం చేస్తున్న ఆయన సతీమణి జమున, కార్పొరేటర్ రాజ్యలక్ష్మి



నాచారంలో పార్టీలో చేరిన వారికి కండువా కప్పుతున్న ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్

బీజేపీని భారీ మెజార్టీతో గెలిపించుకుందాం

వినాయకనగర్, మౌలాలీ, ఏప్రిల్, 28 (ఆంధ్రజ్యోతి): మల్కాజిగిరి లోక్‌సభ అభ్యర్థి ఈటల రాజేందర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుందామని తమిళనాడు ఓబీసీ మోర్చా కార్యదర్శి ప్రేమకుమారి పిలుపునిచ్చారు. వినాయకనగర్ డివిజన్ సూర్యోదయ ఫంక్షన్‌హాల్‌లో జరిగిన బీజేపీ సమావేశానికి కార్పొరేటర్ రాజ్యలక్ష్మీ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు. అదేవిధంగా ఆదివారం మౌలాలి డివిజన్‌లోని కార్పొరేటర్ సునీతాయాదవ్ కార్యాలయంలో బిజెపి బూత్ స్థాయి నాయకులతో ప్రేమకుమారి సమావేశం నిర్వహించారు.

తెలంగాణ కోసం కొట్లాడే బీఆర్ఎస్‌కే మద్దతు పలకాలి

● కంటోన్మెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత

తిరుమలగిరి ఏప్రిల్ 28 (ఆంధ్రజ్యోతి): వార్డ్-8లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత ప్రచారం నిర్వహించారు. మాజీ బోర్డు సభ్యులు లోక్‌నాథ్‌తో కలిసి ఇంటింటికీ తిరిగి క్యాంపెయిన్ చేశారు. స్థానిక అంబేడ్కర్ విగ్రహం నుంచి మొదలైన ప్రచారం రిసాలబజార్, జెండా బస్తీ, కళాసీగూడ, పయనీర్ బజార్ మీదుగా సాగింది. ప్రజా సమస్యలను పరిష్కరిస్తామని గులాబీ నేతలు అంతా హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత మాట్లాడుతూ తెలంగాణ కోసం బరిగీసి కొట్లాడే బీఆర్ఎస్‌కే మద్దతు పలకాలని కోరారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలు ఎవరికీ న్యాయం జరగడం లేదన్నారు. బీఆర్ఎస్‌తోనే కంటోన్మెంట్ నియోజకవర్గం అభివృద్ధి సాధ్యమని స్పష్టం చేశారు. తెలంగాణ ఇంటి పార్టీ బీఆర్ఎస్‌కే సంపూర్ణ మద్దతిచ్చి ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. సాయన్న కుమార్తెగా ఆయనలా ప్రజా సేవ చేసి, మంచి పేరు తెచ్చుకుంటానన్నారు. ఈ ఎన్నికల్లో తనకు ఒక్క అవకాశం ఇవ్వాలని ప్రజలకు నివేదిత విన్నవించారు. 30 ఏళ్లుగా ప్రజా సేవ చేస్తున్న సాయన్న కుటుంబానికే ఓటేస్తామని స్పష్టం చేసారు. ప్రచారంలో మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, స్థానిక బీఆర్ఎస్ అధ్యక్షులు రవి కుమార్, సీనియర్ నాయకులు చంద్రకుమార్, ఉదయ్, ఉమేష్, మంగీలాల్, హేమంత్, సుశీల్ తదితరులు పాల్గొన్నారు.



కరపత్రం అందజేస్తున్న నివేదిత

బీజేపీ, కాంగ్రెస్‌లకు ప్రజలు గుణపాఠం చెప్పాలి



రోడ్‌షోలో పాల్గొన్న రాగిడి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తదితరులు

రామంతాపూర్, ఏప్రిల్ 28 (ఆంధ్రజ్యోతి): రామంతాపూర్ ఏడీఆర్ఎం ఆస్పత్రి నుంచి రాంశంకర్‌నగర్ వరకు శనివారం రాత్రి బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు ఎం.డి ముస్తాక్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున రోడ్ షోను నిర్వహించారు. ఈ రోడ్డు షోకు అడుగడుగునా అపూర్వ స్వాగతం లభించింది. ఈ రోడ్ షోలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిలు మాట్లాడుతూ. కల్లబొల్లి కబుర్లు, మోసపూరిత వాగ్దానాలతో గద్దె నెక్కిన కాంగ్రెస్, మతతత్వ రాజకీయాలకు పాల్పడుతున్న బీజేపీ పార్టీలకు పార్లమెంట్ ఎన్నికలలో ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని, కారు గుర్తుపై ఓటును వేసి బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల ఇన్‌చార్జి జహంగీర్, మాజీ కార్పొరేటర్ గంధం జ్యోత్స్న నాగేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

రాగిడిని ఎంపీగా గెలిపించుకుందాం

జవహర్‌నగర్, ఏప్రిల్, 28 (ఆంధ్రజ్యోతి): గత 30 ఏళ్లలో ఏనాడు జరగనంత అభివృద్ధి బీఆర్ఎస్ హయాంలోనే జరిగిందని జవహర్‌నగర్ కార్పొరేషన్ మాజీ మేయర్ మేకల కావ్య అన్నారు. ఆదివారం కార్పొరేషన్ పరిధిలోని 12వ డివిజన్‌లో కార్పొరేటర్ సతీష్‌కుమార్‌తో కలిసి మల్కాజిగిరి లోక్‌సభ బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలంటూ ఇంటింటి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో కో-ఆప్షన్‌సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



మల్కాజిగిరి బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి ఓటు వేయాల్సిందిగా కోరుతున్న చిలుకానగర్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ -(ఉప్పల్, ఆంధ్రజ్యోతి)



రైల్వే స్టేషన్‌లో దొరికిన బాలుడిని తలిదండ్రులకు అప్పగిస్తున్న మౌలాలి ఆర్పీఎఫ్ సీఐ కి. కిష్టయ్య

తప్పిపోయిన బాలుడు.. తల్లిదండ్రులకు అప్పగింత

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, ఏప్రిల్ 28 (ఆంధ్రజ్యోతి) : ఇంటి నుంచి పారిపోయి రైల్వే స్టేషన్‌కు వచ్చిన ఏడేళ్ల బాలుడిని తల్లిదండ్రులకు అప్పగించారు. మౌలాలి ఆర్పీఎఫ్ కే.కిష్టయ్య తెలిపిన వివరాల ప్రకారం.. బేగంపేట్ ప్రకాశ్‌నగర్‌కు చెందిన ఏడేళ్ల బాలుడు ఇంటి నుంచి పారిపోయి సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు చేరుకున్నాడు. ఆ సమయంలోనే మౌలాలి ఆర్పీఎఫ్ సీఐ కే. కిష్టయ్య, మహిళా కానిస్టేబుల్ రంజన్ నామ్‌దేవ్‌లు ఇద్దరికీ ఒంటరిగా నిలబడి ఉన్న బాలుడు కంటపడ్డాడు. వెంటనే బాలుడిని నుంచి పూర్తి వివరాలు సేకరించిన ఆర్పీఎఫ్ పోలీసులు చైల్డ్ హెల్ప్‌లైన్ ప్రతినిధి జనార్ధన్ పర్యవేక్షణలో తండ్రి జ్ఞానేశ్వర్, తల్లి రాధికకు అప్పగించారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను ప్రయాణికుడికి అప్పగించిన ఆర్పీఎఫ్ పోలీసులు

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, ఏప్రిల్ 28 (ఆంధ్రజ్యోతి) : రైలు దిగిన ఓ ప్రయాణికుడు తన సెల్‌ఫోన్ కనిపించకపోవడంతో ఆర్పీఎఫ్ పోలీసులకు తెలపడంతో, సెల్‌ఫోన్‌ను వెతికి పట్టించిన ఘటన సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో చోటుచేసుకుంది. సికింద్రాబాద్ ఆర్పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ కల్పన తెలిపిన వివరాల ప్రకారం.. విశాఖ పట్నంకు చెందిన హేమంత్ అనే ప్రయాణికుడు ఆదివారం గోదావరి ఎక్స్‌ప్రెస్ రైలులో సికింద్రాబాద్‌లో దిగాడు. ఈ క్రమంలో తన వద్ద ఉన్న రూ.15వేలు విలువ చేసే సెల్‌ఫోన్ కనిపించకోవడంతో ఆ సమయంలో పెట్రోలింగ్ చేస్తున్న ఆర్పీఎఫ్ ఏఎస్సై వెంకట్‌రావు, మహిళా కానిస్టేబుల్ వెంకటమ్మలు కలిసి గోదావరి ఎక్స్‌ప్రెస్ రైలులో బి4-28 కోచ్‌లో సెల్‌ఫోన్ ఉన్నట్లు తెలుసుకుని సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. వెంటనే బాధితుడు హేమంత్‌కు సెల్‌ఫోన్‌ను అందజేశారు. రైళ్లలో ప్రయాణం చేస్తున్న ప్రయాణికులు ఎవరు కూడా లగేజీలపై నిర్లక్ష్యం చూపకూడదని సూచించారు.



ప్రయాణికుడికి సెల్‌ఫోన్ అప్పగిస్తున్న ఆర్పీఎఫ్ ఎస్సై వెంకట్‌రావు

బాపూజీనగర్‌లో ఉచిత మెగా వైద్యశిబిరం

సికింద్రాబాద్, ఏప్రిల్ 28 (ఆంధ్రజ్యోతి): బద్రి విశాల్ పన్నాలాల్ పిత్తి ట్రస్ట్, అగ్రర్వాల్ సేవాదళ్, బోయినపల్లి అగ్రర్వాల్ సమాజ్ ఆధ్వర్యంలో ఆదివారం బాపూజీనగర్‌లోని ప్రాథమిక పాఠశాలలో ఉచిత మెగా వైద్యశిబిరంను నిర్వహించారు. కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన్ ప్రతాప్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఈ వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. కంటి, దంత, గుండె, ఈసీజీ, ఫిజియోథెరపీ, కీళ్లకు సంబంధించిన పరీక్షలను ఉచితంగా నిర్వహించి అవసరమైన మందులను అందజేసినట్లు నిర్వాహకులు ప్రదీప్ అగ్రర్వాల్ తెలిపారు. దాదాపు ఐదువందల మందికి శిబిరంలో వైద్య సేవలందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థల ప్రతినిధులు సుధీర్‌గుప్తా, సురేందర్‌గోయల్, సంజయ్‌సంఘీ, అజయ్, మోహిత్ అగ్రర్వాల్ తదితరులు పాల్గొన్నారు.



ఉచిత మెగా వైద్య శిబిరంలో పాల్గొన్న కంటోన్మెంట్ మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్

తప్పిపోయిన యువతి కుటుంబ సభ్యుల చెంతకు



యువతిని కుటుంబ సభ్యులకు అప్పగిస్తున్న ఆర్పీఎఫ్ పోలీసులు

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, ఏప్రిల్ 28 (ఆంధ్రజ్యోతి) : వైద్యం కోసం వచ్చి సికింద్రాబాద్‌లో తప్పిపోయిన యువతిని సికింద్రాబాద్ ఆర్పీఎఫ్ పోలీసులకు అప్పగించామని సికింద్రాబాద్ ఇన్‌స్పెక్టర్ కల్పన చెప్పారు. బద్రాచలంకు చెందిన ముస్కాన్ తార(19) ఈనెల 27న హైద్రాబాద్‌లో వైద్యం కోసం వచ్చి సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో రైలు దిగింది. ఎక్కడికి పోవాలో అర్థంగాకపోవడంతో ఆ సమయంలో సికింద్రాబాద్ ఆర్పీఎఫ్ ఏఎస్సై వెంకట్‌రావు, మహిళా కానిస్టేబుల్ శ్రావణి, వైశాలిలు ఒంటరిగా ఉన్న యువతిని అదుపులోకి తీసుకుని విచారించారు. హైద్రాబాద్‌లో వైద్యం కోసం వచ్చి తప్పిపోవడంతో సికింద్రాబాద్‌లోనే ఉండాల్సి వచ్చిందని తెలపడంతో వెంటనే ఆర్పీఎఫ్ ఎస్సై వెంకట్‌రెడ్డి కుటుంబ సభ్యులతో మాట్లాడి భద్రాచలంలో ఉన్న కుటుంబ సభ్యుల్ని సికింద్రాబాద్‌కు పిలిపించి, ఐడీ కార్డులు ఆధారంగా చైల్డ్ హెల్ప్‌లైన్ జనార్ధన్ పర్యవేక్షణలో సఖి సెంటర్‌కు తరలించిన అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు చెప్పారు.

కాంగ్రెస్ పార్టీలో చేరికలు

మారేడుపల్లి, ఏప్రిల్ 28 (ఆంధ్రజ్యోతి): కంటోన్మెంట్ నియోజకవర్గం ఐదవ వార్డు పరిధిలోని సంజీవయ్య నగర్‌లో స్థానికవాసులు నాగేందర్ యాదవ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు కంటోన్మెంట్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీగణేష్ సమక్షంలో చేరారు. చేరినవారిలో శ్రీను, మాణిక్యం, బాల్‌రాజ్, రమేష్, సురేష్, శివ, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



నాగేందర్ యాదవ్ ఆధ్వర్యంలో అభ్యర్థి శ్రీగణేష్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ నాయకులు



కప్ అందుకుంటున్న మౌలాలి డీజిల్ షెడ్ క్రీడాకారులు

క్రికెట్ లీగ్ విజేత మౌలాలీ డీజిల్ షెడ్

చిలకలగూడ, ఏప్రిల్ 28 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్, ఆర్.ఆర్.సి.మైదానంలో ఆదివారం మౌలాలి ప్రీమియర్ క్రికెట్ లీగ్ 20204 పోటీలు ఉత్కంఠభరితంగా సాగాయి. దక్షిణ మధ్య రైల్వే, కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ అధ్యక్షుడు చిలుకస్వామి పోటీలు లాంఛనంగా ప్రారంభించి మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఉల్లాసం, ఆరోగ్యం లభిస్తాయని, ప్రతి ఒక్కరూ క్రీడల్లో చురుగ్గా పాల్గొనాలని తెలిపారు. ఆర్గనైజర్ మహేష్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో ఆరు జట్లు పాల్గొనగా, హోరాహోరి జరిగిన మ్యాచ్‌లలో మౌలాలీ డీజిల్ షెడ్ విజేతగా, రన్నర్ అప్‌గా ట్రైన్ సెట్ మెయింటెనెన్స్ నిలిచింది. విజేతలకి బహుమతులు అందజేశారు.

మహిళ ఆత్మహత్యాయత్నం

రాంగోపాల్ పేట్, ఏప్రిల్ 28 (ఆంధ్రజ్యోతి): కుటుంబ కలహాలతో ఓ మహిళ ఆదివారం హుస్సేన్‌సాగర్‌లో దూకి ఆత్మహత్యకు యత్నించింది. సెక్రటేరియట్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అత్తాపూర్‌కు చెందిన మహిళ(33)కు వివాహమై 8ఏళ్లు అయినా పిల్లలు కలగలేదు. దీంతో అత్తింటి వారి పోరు ఎక్కువవడంతో మానసికంగా కుంగిపోయిన మహిళ ఆదివారం మధ్యాహ్నం సెక్రటేరియట్ నార్త్ ఈస్ట్‌గేట్ ఎదురుగా ఉన్న హుస్సేన్ సాగర్ జలాశయంలో దూకింది. అదే సమయంలో సెక్రటేరియట్ గేటు వద్ద విధులు నిర్వహిస్తున్న మహిళా కానిస్టేబుల్ టీఎస్ఎస్పీ కానిస్టేబుల్ అశోక్‌ను అప్రమత్తం చేయగా, ఆయన వెంటనే ఆ మహిళను కాపాడి సెక్రటేరియట్ పోలీసులకు అప్పగించాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు కుటుంబ సభ్యులను రప్పించి ఆ మహిళకు, కుటుంబ సభ్యులకు కౌన్సెలింగ్ ఇచ్చివారికి అప్పగించారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

● జంపన ప్రతాప్

సికింద్రాబాద్, ఏప్రిల్ 28 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ నాయకులు, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన్ ప్రతాప్ మూడోవ వార్డు ఓల్డ్ మడ్‌ఫోర్ట్ బస్తీ వాసులతో సమావేశమయ్యారు. మే 13న జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓటువేసి గెలిపించాలని బస్తీవాసులను కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నందున సమస్యల పరిష్కారం అవుతాయని సమస్యల పరిష్కారానికి తాను కృషి చేస్తానని జంపన ప్రతాప్ హామీ ఇచ్చారు. ఎంపీ అభ్యర్థి సునీతా మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీగణేశ్‌కు ఓటువేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బస్తీకమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.